క్లుప్తంగా

పోలీసుల ఆధ్వర్యంలో వాలీబాల్ పోటీలు

కన్నాయిగూడెం: పోలీసుల ఆధ్వర్యంలో ఈ నెల 7న నిర్వహించే వాలీబాల్ పోటీల్లో మండలంలోని యువత అధిక సంఖ్యలో పాల్గొనాలని ఎస్సై వెంకటేశ్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆసక్తి ఉన్నవారు జట్లు వారీగా పోలీస్‌స్టేషన్‌లో పేరు నమోదు చేసుకోవాలని సూచించారు. విజేతలుగా నిలిచిన జట్టుకు బహుమతితోపాటు, జిల్లా కేంద్రంలో నిర్వహించే క్రీడలకు ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. 87126 70089 ఫోన్ నంబర్ ద్వారా సంప్రదించాలని సూచించారు.

బాలల హక్కులపై అవగాహన అవసరం



వెంకటాపురం(ఎం): బాలల హక్కులపై ఆశా కార్యకర్తలు అవగాహన కలిగి ఉండాలని వెంకటాపురం పీహెచ్‌సీ వైద్యాధికారిణి రిషిత సూచించారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశా కార్యకర్తలకు బాలల హక్కుల పరిరక్షణ, చట్టాలపై నిర్వహించిన అవగాహన సదస్సుకు సోషల్ వర్కర్ జ్యోతి అధ్యక్షత వహించగా డాక్టర్ రిషిత మాట్లాడారు. బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమన్నారు. గ్రామాల్లో బడి ఈడు పిల్లలను గుర్తించి బడిలో చేర్పించాలని పిలుపునిచ్చారు. బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో బాలల పరిరక్షణ అధికారి ఎన్.హరికృష్ణ, డాక్టర్ భవ్య, సూపర్ వైజర్ విక్రమ్, పీహెచ్ఎం శోభారాణి, హెచ్ఎస్ పుష్ప, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

అరటిపండ్లతో అలంకరణ



కాటారం: శ్రావణమాసం మొదటి మంగళవారం సందర్భంగా గారెపల్లికి చెందిన బచ్చు అశోక్‌గుప్త లలిత దంపతులు మండల కేంద్రంలోని కాటారం శ్రీ భక్తాంజనేయ స్వామి ఆలయంలో ఆంజనేయస్వామిని అరటిపండ్లతో అలంకరించారు. అంతకముందు స్వామి వారికి ఆలయ పురోహితులు నిఖిల్‌శాస్త్రి ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. ఆంజనేయ స్వామి విగ్రహం, చుట్టూ అరటిపండ్లు అత్యంత శోభాయమానంగా నెలకొనడంతో విశిష్టతను సంతరించుకుంది.

హనుమాన్ ఆలయంలో పూజలు

మల్హర్: శ్రావణ మంగళవారం సందర్భంగా మండలంలోని తాడిచర్ల హనుమాన్ ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా భక్తులు హనుమాన్ స్వామి భక్తి శ్రద్ధలతో దర్శించుకొని అభిషేకాలు చేసి, పూజలు చేశారు. మొక్కలు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో మల్క మోహన్‌రావు, శ్రీధర్ తదితర భక్తులు పాల్గొన్నారు.

ఎన్‌ఏఎస్ సర్వే టెస్ట్ శిక్షణ పూర్తి



చిట్యాల: ప్రాథమిక స్థాయిలో మూడో తరగతి విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పరీక్షించడానికి నవంబర్‌లో నిర్వహించే నేషనల్ అచీవ్‌మెంట్ సర్వే టెస్ట్‌కు ప్రాథమిక స్థాయి ఉపాధ్యాయులకు రెండు రోజుల శిక్షణ పూర్తయినట్లు చల్లగరిగ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు రూఫ్సీ తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. కేంద్ర మానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వ శాఖ, ఎన్సీఆర్టీ, యూనిసెఫ్, అన్ని రాష్ట్రాల ఎస్సీఆర్టీల ఆధ్వర్యంలో రాష్ట్రంలో అన్ని ప్రభుత్వ, ప్రైవేట్, అన్‌ఎయిడెడ్, అన్ని రకాల పాఠశాలల విద్యార్థులకు మూడో తరగతిలోని అభ్యసన సామర్థ్యాలపై జాతీయ స్థాయిలో న్యాయ పరీక్ష జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రఘుపతి, ఊర్మిళ, కిరణ్, సదానందం, శ్రీకాంత్, తిరుపతయ్య, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

గోవిందరావుపేట: కర్లపల్లి ఆశ్రమ పాఠశాలలో..



కన్నాయిగూడెం: గూర్రేవుల జిల్లా పరిషత్ పాఠశాలలో..



జయశంకర్ సార్‌కు ఘననివాళి

జిల్లా వ్యాప్తంగా ప్రొఫెసర్ జయశంకర్ జయంతిని మంగళవారం ఘనంగా నిర్వహించారు. విద్యాసంస్థలు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు, యువజన సంఘాల ఆధ్వర్యంలో జయశంకర్ విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడడం కోసం ఆయన చేసిన కృషిని కొనియాడారు.

ఏటూరునాగారం: మండలంలోని గ్రామాల్లో, ప్రభుత్వ కార్యాలయాల్లో తెలంగాణ సిద్దాంత కర్త, ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ సార్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మంగళవారం మండల కేంద్రంలోని ఐటీడీఏ కార్యాలయంలో ఐటీడీఏ పీఓ చిత్రామిశ్ర తదితరులు.. జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో డీడీ పోచం, డిప్యూటీడీఎంహెచ్ఓ క్రాంతి, డీటీ అనిల్, అకౌంట్స్ మేనేజర్ నర్సింగరావు, పెసా కోఆర్డినేటర్ ప్రభాకర్, మేనేజర్ శ్రీనివాస్, జేడీఎం కొండల్‌రావు పాల్గొన్నారు. జయశంకర్ సార్ ఆశయాలను కొనసాగించాలని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు గడదాసు సునీల్‌కుమార్ అన్నారు. మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలోని జయశంకర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు తుమ్మ మల్లారెడ్డి, నాయకులు ఖాజాపాషా, రాంనర్సయ్య, దన్నపునేని కిరణ్, కుమ్మరి చంద్రబాబు, బట్టు రమేశ్, కాళ్ల రామకృష్ణ, గండెపల్లి నర్సయ్య, చిన్ని, ముత్తయ్య, తిరుపతి, శ్రీరాములు, బాసాని శేఖర్, కుమార్, రమణయ్య, రాంబాబు పాల్గొన్నారు. ఏటూరునాగారం గ్రామ పంచాయతీలో జయశంకర్ చిత్రపటానికి పూలమాలవేశారు. పంచాయతీ కార్యదర్శి రమాదేవి, సిబ్బంది వెంకన్న, రవీందర్, లక్ష్మీనారాయణ, దయాకర్, జ్యోతి పాల్గొన్నారు.

గోవిందరావుపేట: ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత పాఠశాల కర్లపల్లిలో మంగళవారం జయశంకర్ జయంతిని ప్రధానోపాధ్యాయులు గాంగునాయక్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు గాంగునాయక్ మాట్లాడారు. ప్రత్యేక తెలంగాణతోనే మన బతుకులు మారుతాయని తెలిపిన మహానుభావుడు జయశంకర్ అని గుర్తు చేసుకున్నారు. జయశంకర్ జీవితం విద్యార్థి లోకానికి ఆదర్శప్రాయం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్తగా బదిలీపై వచ్చిన ప్రధానోపాధ్యాయులు గాంగునాయక్‌ని, పాఠశాల నుంచి పదోన్నతిపై కన్నాయిగూడేనికి వెళ్లిన ఉపాధ్యాయులు దయాసాగర్‌ని పాఠశాల ఉపాధ్యాయ బృందం ఆధ్వర్యంలో సన్మానించారు.

కన్నాయిగూడెం: మండలంలో తెలంగాణ జాతిపిత, సిద్దాంత కర్త జయశంకర్ జయంతిని నిర్వహించారు. మండలంలోని గూర్రేవుల జిల్లా పరిషత్ పాఠశాలల్లో ఉపాధ్యాయులు జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాలులర్పించారు. అనంతరం తెలంగాణ కోసం జయశంకర్ చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో పీఆర్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి కొయ్యడ సురేందర్, వర్కింగ్ ప్రెసిడెంట్ రాత్ రాజు, అంజయ్య, కోటి, వెంకటేశ్, వేణుగోపాల్, రాజేంద్రచారి,సతీష్, సమ్మక్క, కల్పన, సరస్వతి, స్వాతి పాల్గొన్నారు

వెంకటాపురం(కె): మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం జయశంకర్ జయంతి వేడుకలను వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ రాజేంద్ర ప్రసాద్, సిబ్బంది సత్యనారాయణ తదితరులు ఉన్నారు

వాజేడు: తహసీల్దార్ కార్యాలయంలో జయశంకర్ జయంతిని మంగళవారం నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్, డిప్యూటీ తహసీల్దార్ రాహుల్ చంద్ర వర్మ, సిబ్బంది ఉన్నారు. మండల పరిధిలోని పెనుగోలు కాలనీ అంగన్‌వాడీ కేంద్రంలో జయశంకర్ సార్ జయంతిని నిర్వహించారు. అంగన్ వాడీ సూపర్ వైజర్ మనోరమ ఆధ్వర్యంలో ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు.

మంగపేట: మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో జయశంకర్ జయంతిని మండల స్పెషలాఫీసర్ తుల రవి, ఎంపీడీఓ శ్రీకాంత్‌నాయుడు ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జయశంకర్ చిత్ర పటానికి పూలమాలతో సత్కరించి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో కార్యాలయ పర్యవేక్షకులు ఆలేటి సుదర్శన్, జూనియర్ అసిస్టెంట్ నాగేందర్, టైపిస్టు భిక్షపతి పాల్గొన్నారు. కమలాపురం బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జయశంకర్ జయంతిని పార్టీ సీనియర్ నాయకుడు పప్పు వెంకట్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తుక్కాని శ్రీనివాస్, కుర్బాన్‌అలీ, చీకుర్తి సుదాకర్, రాజయ్య యాదవ్, రాజేష్‌నాయక్, పగడాల వెంకట్‌రెడ్డి, గంగుల శ్రీనివాస్‌యాదవ్, తురక శ్రీనివాస్ ఎస్కే సిరాజ్ తదితరులు పాల్గొన్నారు.



ఏటూరునాగారం : జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేస్తున్న ఐటీడీఏ పీఓ చిత్రామిశ్ర



వాజేడు: పెనుగోలు అంగన్ వాడీ కేంద్రంలో..



మంగపేట: నివాళులర్పిస్తున్న అధికారులు



నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకులు



వెంకటాపురం(కె)లో..

తెలంగాణ ఉద్యమంలో గద్దర్ పాత్ర మరువలేనిది

ములుగు: తెలంగాణ ఉద్యమంలో యుద్ధనౌక గద్దర్ పాత్ర మరువలేనిదని జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకుడు బాదం ప్రవీణ్, జిల్లా సాధన సమితి అధ్యక్షుడు, ప్రజా సంఘాల జేఏసీ అధ్యక్షుడు ముంజాల భిక్షపతి గౌడ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని డీఎల్ఆర్ ఫంక్షన్ హాల్‌లో మంగళవారం కళాకారులు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో కళాకారుల సంఘం జిల్లా అధ్యక్షుడు గోల్కొండ బుచ్చన్న అధ్యక్షతన గద్దర్ వర్ధంతి సభను ఘనంగా నిర్వహించారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో తన ఆట పాటలతో ప్రజలను చైతన్య పరిచి, ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటులో గద్దర్ ప్రముఖ పాత్ర పోషించారని తెలిపారు. కళాకారులు తమ ఆటపాటలతో సభా ప్రాంగణాన్ని ఉర్రూతలూగించారు. ఈ సందర్భంగా గద్దర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అతిథుల సమక్షంలో సీనియర్ కళాకారులు పోరిక శ్యామేల్ నాయక్, ములుగు గద్దర్ పోలేపాక యాకయ్యలను శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో బుర్రి సతీశ్ మాదిగ, సాగర్, గట్ల రాజయ్య, జన్ను రవి మాదిగ, జర్నలిస్టుల నాయకులు చుంచు రవి, సామ్యూల్ నాయక్, దుర్గం రమణన్న, బైకని సాగర్, పోరిక విజయ్ రాంనాయక్, తదితరులు పాల్గొన్నారు.



గద్దర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ముఖ్య అతిథులు, నిర్వాహకులు

మహిళపై పోలీసుల థర్డ్ డిగ్రీ దుర్మార్గం



సమావేశంలో మాట్లాడుతున్న తరుణ్

గోవిందరావుపేట: షాద్‌నగర్‌లో బంగారం దొంగతనం నెపంతో దళిత మహిళపై పోలీసులు రాత్రి సమయంలో థర్డ్ డిగ్రీ ఉపయోగించి చిత్రహింసలకు గురిచేయడం సరికాదని, సంబంధిత పోలీసులను తక్షణమే చర్యలు తీసుకోవాలని, వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులను నమోదు చేయాలని ధర్మ సమాజ్ పార్టీ జిల్లా కన్వీనర్ తరుణ్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో నిర్వహించిన పార్టీ సమావేశంలో జిల్లా ఇన్‌చార్జ్ పసులాది ముఖేష్ తదితరులతో కలిసి, మాట్లాడారు. సంబంధిత అధికారులను సస్పెన్షన్ కాదు.. సర్వీస్ నుంచి తొలగించాలని, చట్టం ముందు అందరూ సమానమనే భావన ప్రజలకు కల్పించాలన్నారు. బలవంతంగా నేరం ఒప్పుకోమని కస్టోడియల్ టార్చర్ చేయడం హేయమైన చర్య అని అన్నారు. డీఐ రామ్ రెడ్డిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి కేసు నమోదు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి

ములుగురూరల్ : జిల్లాల్లో విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) జిల్లా సాదు రాకేశ్ అన్నారు. మండలంలోని మధనపల్లి కేజీబీవి పాఠశాలను ఎస్ఎఫ్ఐ నాయకుల బృందం మంగళవారం సర్వే చేసినట్లు ఆయన తెలిపారు. తమ సర్వేలో అనేక సమస్యలు వెలుగులోకి వచ్చాయన్నారు. కేజీబీవీ పాఠశాలలో ఇంటర్మీడియట్ విద్యార్థులకు పాఠశాల ప్రారంభమైన నాటినుంచి విద్యాబోధన జరగలేదన్నారు. విద్యావ్యవస్థ ఇంత దారుణంగా ఉంటే పేద మధ్య తరగతి విద్యార్థులు ఎలా చదువుకోవాలని ప్రశ్నించారు. తక్షణమే పాఠశాలలో ఉపాధ్యాయులను నియమించి విద్యాబోధన జరిగేలా చర్యలు చేపట్టాలని లేని పక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి మోరె లక్ష్మణ్, నాయకులు రాజు, రమేష్, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రాకేశ్

కన్నయ్య మరణం బాధాకరం

గోవిందరావుపేట: కుర్సం కన్నయ్య మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు అని రాష్ట్ర మంత్రి సీతక్క అన్నారు. మండలంలోని మొట్లగూడెం గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ కుర్సం కన్నయ్య మృతిచెందగా.. మంత్రి సీతక్క నివాళులర్పించారు. ఆమె వెంట పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్, పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.



నివాళులర్పిస్తున్న మంత్రి సీతక్క

ఎల్‌ఎంపీ రిజిస్టర్లను పకడ్బందీగా నిర్వహించాలి



ఆశాలతో ఆస్పిరేషనల్ బ్లాక్ పనితీరుపై సమీక్ష నిర్వహిస్తున్న అధికారులు

కన్నాయిగూడెం: సంపూర్ణ అభియాన్ ఆస్పిరేషనల్ బ్లాక్ కార్యక్రమంలో భాగంగా ఎల్‌ఎంపీ రిజిస్టర్లను ఆశాలు పకడ్బందీగా నిర్వహించాలని డాక్టర్ అభినవ్ అన్నారు. మండల కేంద్రంలోని విద్యావనరుల కేంద్రంలో ఆశాలతో కలిసి ఆశా డే కార్యక్రమం నిర్వహించారు. అనంతరం రివ్యూ చేసి గర్భిణులకు సంబంధించిన ఎల్‌ఎంపీ రిజిస్టర్లను పరిశీలించారు. ఎన్సీడీ స్క్రీనింగ్‌ను ఇచ్చిన టార్గెట్ ప్రకారం పూర్తి చేయాలని కోరారు. ఆగస్టు చివరిలోగా 100 శాతం పూర్తి చేసి ఉంచాలని తెలిపారు. ఎన్ఎహెచ్ ఎన్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ శ్రీకాంత్ మాట్లాడుతూ.. గర్భిణుల త్రైమాసికం నుంచి 100 శాతం నమోదు చేయాలన్నారు. ఎప్పటికప్పుడు అప్డేట్ చేయాలని సూచించారు. వీటిపై అలసత్వం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. చైల్డ్ హెల్ఫర్ సూపర్ వైజర్ గీతా మాట్లడుతూ.. చిన్నపిల్లలపై అఘాయిత్యాలు జరిగితే తమ దృష్టికి తీసుకురావాలని 1098టూల్ ఫ్రీ కి కాల్ చేయాలని కోరారు. ఆస్పిరేషనల్ బ్లాక్ కో ఆర్డినేటర్ రవీశ్, ఎన్సీడీ ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ పవన్, ఏఎన్ఎంలు, ఆశాలు పాల్గొన్నారు.

దళితబంధు నిధులు విడుదల చేయాలి

కన్నాయిగూడెం/వెంకటాపురం(ఎం): దళితబంధు నిధులు విడుదల చేయాలని ఎంపీడీఓ అనితకు లబ్ధిదారులు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా దళిత బంధు సాధన సమితి రాష్ట్ర సోషల్ మీడియా కోఆర్డినేటర్ రాజేశ్ మాట్లాడుతూ.. రెండో దఫా గ్రౌండింగ్ చేసి నిధులు విడుదల చేసి కలెక్టర్ ఖాతాలో జమ చేసిన అప్పటి ప్రభుత్వం ఎన్నికల కోడ్‌తో నిధులను నిలిపి వేసిందని తెలిపారు. వెంటనే ఆ నిధులను విడుదల చేయాలని కోరారు. కార్యక్రమంలో మావురిగారి వెంకటయ్య, గజ్జల రాజుకుమార్, జనగం రవీందర్, నర్సింహారావు, నాగార్జున్, జాడి రాజబాబు, సునార్కని సూర్యరావు, తిప్పనపల్లి లక్ష్మయ్య, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా.. వెంకటాపురం(ఎం) మండల పరిషత్ కార్యాలయాధికారికి దళితబంధు లబ్ధిదారులు మంగళవారం వినతిపత్రం అందించారు. జనగాం రవీందర్, పత్తిరి దశరథం, మోరె రవి, ఇటికాల భద్రయ్య పాల్గొన్నారు.



వినతి పత్రం అందజేస్తున్న లబ్ధిదారులు

క్రీడలతో స్నేహభావం పెంపొందుతుంది

వెంకటాపురం(ఎం): క్రీడలతో క్రీడాకారుల మధ్య స్నేహ భావం పెంపొందుతుందని వెంకటాపురం ఎస్సై జక్కుల సతీశ్ పేర్కొన్నారు. మండలంలోని పాలంపేటలో నిర్వహించిన మండల స్థాయి వాలీబాల్ క్రీడోత్సవాలు మంగళవారం ముగిశాయి. ఫైనల్‌లో బుర్గుపేట, అందుగులమీది జట్లు తలపడగా బుర్గుపేట జట్టు విజయం సాధించి కప్‌ను గెలుచుకుంది. ఈ సందర్భంగా జరిగిన బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమానికి జెడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ప్రభాకర్ అధ్యక్షత వహించగా ఎస్సై ముఖ్య అతిథిగా హాజరై క్రీడాకారులకు బహుమతులను అందించారు. క్రీడల్లో గెలుపోటములు సహజమన్నారు. గ్రామీణ క్రీడాకారుల్లో దాగి ఉన్న నైపుణ్యతను వెలికితీసేందుకు ఇలాంటి క్రీడలు దోహదపడుతాయని వెల్లడించారు. అనంతరం డ్రగ్స్‌ను నిర్మూలిద్దాం, డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం అనే వాల్‌పోస్టర్లను క్రీడాకారులతో కలిసి ఎస్సై ఆవిష్కరించారు.



క్రీడాకారులతో కలిసి వాల్‌పోస్టర్లను ఆవిష్కరిస్తున్న నిర్వాహకులు

గ్రామాల్లో కొనసాగుతున్న స్వచ్ఛదనం-పచ్చదనం

ఏటూరునాగారం: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛదనం- పచ్చదనం కార్యక్రమాన్ని గ్రామ గ్రామాల్లో మంగళవారం చేపట్టారు. మండలంలోని ప్రభుత్వ కార్యాలయాలు, ఆస్పత్రులు, అంగన్‌వాడీ కేంద్రాలు, సబ్ సెంటర్లు, వాటర్ ట్యాంక్‌ల క్లీనింగ్, చుట్టూ పరిసరాల పరిశుభ్రత కార్యక్రమాన్ని చేపట్టారు. రొయ్యూర్ సబ్‌సెంటర్‌లో ఏఎన్ఎంలు పరిసరాలను శుభ్రం చేసి చెత్తాచెదారాన్ని తొలగించారు. మండల కేంద్రంలో వాటర్ ట్యాంక్‌ల క్లోరినేషన్, ట్యాంక్‌ల క్లీనింగ్ చేపట్టారు. అంతేకాకుండా తరగతి గదులు శుభ్రం చేశారు. ఏటూరునాగారం గ్రామ పంచాయతీ పరిధిలో స్వచ్ఛదనం, పచ్చదనం కింద జునగరి లక్ష్మి, వసంత లక్ష్మి, వసంత దుర్గ, కానురు సరస్వతి, నెగరకంటి ముత్తేష్ లబ్ధిదారులను ఎంపిక చేసిన మరుగుదొడ్ల నిర్మాణం పనులు చేపట్టినట్లు రమాదేవి తెలిపారు. కార్యక్రమంలో ఎంపీఓ కుమార్, ఈజీఎస్ ఎఫ్ఏ సాంబశివరావు, సీసీ సమ్మక్క, వీఏఓ స్రవంతి, రొయ్యూర్ వైద్యాధికారిణి సుమలత, అనిల్, ఏఎన్ఎంలు పావణి, ఆదిలక్ష్మి, సులోచన, గీత తదితరులు పాల్గొన్నారు.

వాజేడు: మండల పరిధిలోని గుమ్మడిదొడ్డి గ్రామ పంచాయతీలో మంగళవారం కార్యదర్శి రేఖాశ్రీ ఆధ్వర్యంలో శానిటేషన్ పనులను ముమ్మరంగా చేశారు. స్వచ్ఛదనం, పచ్చదనం కార్యక్రమంలో భాగంగా ఈ పనులను నిర్వహించినట్లు కార్యదర్శి తెలిపారు. మంచి నీటి ట్యాంకులు, బావుల వద్ద ఉన్న పిచ్చి మొక్కలు, గడ్డిని తొలగించారు. తాగునీటి బావుల్లో క్లోరినేషన్ చేశారు. మంచి నీటి ట్యాంకును లోపలి భాగంలో శుభ్రం చేశారు. గ్రామంలోని వీధుల వెంట బ్లీచింగ్ చల్లారు.



ఏటూరునాగారం: పిచ్చిమొక్కలను తొలగిస్తున్న జీపీ సిబ్బంది

బుచ్చంపేటలో ర్యాలీ

మంగపేట: మండలంలోని బుచ్చంపేటలో పంచాయతీ కార్యదర్శి టింగా సుదర్శన్ ఆధ్వర్యంలో మంగళవారం స్వచ్ఛదనం పచ్చదనం ర్యాలీ నిర్వహించారు. గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. సుదర్శన్ మాట్లాడుతూ ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలంటే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. జనావాసాల్లో వర్షపు నీరు, మురుగు నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని తెలిపారు. వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలన్నారు. ప్రతీ ఒక్కరు మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ప్రాథమికోన్నత పాఠశాల పాధ్యాయులు, విద్యార్థులు, ఆశా వర్కర్లు, మాజీ సర్పంచ్ పగిడిపల్లి వెంకటేశ్వర్లు, గ్రామస్తులు, యువకులు పాల్గొన్నారు.

అటవీశాఖ ఆధ్వర్యంలో ర్యాలీ

వెంకటాపురం(ఎం): వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛదనం-పచ్చదనం ర్యాలీని మండలంలోని రామప్ప దేవాలయం నుంచి పాలంపేట వరకు అటవీశాఖ అధికారులు మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా రోడ్డుకు ఇరువైపులా ఉన్న పిచ్చిమొక్కలను తొలగిస్తూ, ప్లాస్టిక్ వ్యర్థ పదార్థాలను సేకరిస్తూ ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించాలని పేర్కొంటూ శ్రమదానం చేశారు. కార్యక్రమంలో ములుగు ఎఫ్ఆర్ఓ డోలి శంకర్, డీఆర్ఓలు మధుబాబు, యాకూబ్ జానీ, రవికుమార్, ఎఫ్ఎస్ఓ రవీందర్, ఎఫ్‌బీఓ నవీన్ పాల్గొన్నారు.



మంగపేట: ప్రతిజ్ఞ చేస్తున్న గ్రామస్తులు



వాజేడు: బావి వద్ద గడ్డి తొలగిస్తున్న కార్మికులు



పాలంపేటలో ర్యాలీ నిర్వహిస్తున్న అటవీశాఖ అధికారులు

ఎస్సీ డిక్లరేషన్ హామీలు అమలు చేయాలి

వెంకటాపురం(కె): కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన ఎస్సీ డిక్లరేషన్ హామీలను అమలు చేయాలని కోరుతూ మంగళవారం తహసీల్దార్ లక్ష్మీ రాజయ్యకు బీజేపీ ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షుడు అట్లూరి రఘురామ్ మాట్లాడారు. రాష్ట్ర బడ్జెట్‌లో ఎస్సీ డిక్లరేషన్ కోసం ఎలాంటి నిధులు కేటాయించకపోవడం సరికాదన్నారు. నాయకులు కోగిల శ్రీను, సాధనపల్లి విజయ్‌కుమార్, తోట సతీష్, చిట్టెం ఈశ్వరావు, అంకా దుర్గా, చక్రపాణి, నరేంద్ర, రాజు ఉన్నారు.



వినతి పత్రం అందజేస్తున్న నాయకులు